క్లుప్తంగా

ఆపదలో మిత్రుల అండ



సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి గ్రామానికి చెందిన విఠల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నర్సాపూర్(జి) జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998–99లో అతడితో పదోతరగతి చదివిన విద్యార్థులు రూ.76వేలు పోగు చేసి నిర్మల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శుక్రవారం ఆయన కుటుంబసభ్యులకు అందించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బోనమెత్తిన భక్తులు

తానూరు: మండలంలోని బోరిగాం గ్రామంలో హనుమాన్ జాతర సందర్భంగా శుక్రవారం మహాలక్ష్మి, పోచమ్మ ఆలయాల్లో అమ్మవారికి భక్తులు బోనాలను నైవేద్యంగా సమర్పించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం డప్పు వాయిద్యాలతో మహాలక్ష్మి, పోచమ్మ ఆలయానికి ఊరేగింపుగా తరలివచ్చారు. దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎస్సై రమేశ్, శివాజీపటేల్ పాల్గొన్నారు.

తగ్గిన పత్తి ధర

సారంగాపూర్: ప్రస్తుతం మార్కెట్‌లోకి బీబీ, ఎస్‌పీఎల్ రకం పత్తి వస్తున్నందున పత్తి ధరలను క్వింటాలుకు రూ.7471కి తగ్గించారని మార్కెట్ కార్యదర్శి ధూమ్మానాయక్ తెలిపారు. సీసీఐ కొనుగోలు కేంద్రానికి ఇదే రకమైన పత్తి సరఫరా అవుతున్న నేపథ్యంలో సీసీఐ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పత్తి రైతులు ఈవిషయాన్ని గుర్తించాలని కోరారు.

స్వయంఉపాధి పొందాలి

నిర్మల్‌టౌన్: ప్రభుత్వం అందించే రుణాలతో స్వయంఉపాధి పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో దివ్యాంగుల సంక్షేమశాఖ ద్వారా మంజూరైన స్వయంఉపాధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో పట్టణానికి చెందిన ఇషా బేగం, సాయికిరణ్ కు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెక్కులు అందించారు. మున్సిపల్ కమిషనర్ ఖామర్ అహ్మద్, మెప్మా పీడీ సుభాశ్, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

సన్మానం

బాసర: బాసర ట్రిపుల్ ఐటీలో సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డీన్‌గా నియమితులైన డాక్టర్ విఠల్‌ను.. అక్కడ పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అందరి సహకారంతో యూనివర్సిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని డీన్ పేర్కొన్నారు. అతిథి అధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్షుడు ఉల్లెంగ ముత్యం, ప్రధాన కార్యదర్శి బైరు రాజేశ్, సభ్యులు కృష్ణమూర్తి, రాహుల్, అంజనికుమార్, ప్రవీణ్ కుమార్, నవీన్, శ్రీధర్, రవి, సోఫియా, సింధూజ, హారిక తదితరులు పాల్గొన్నారు.

శ్రీహరిరావును కలిసిన న్యాయవాదులు



శ్రీహరిరావును సన్మానిస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావును ప్రభుత్వ ప్లీడర్(పీపీ) శుభకరన్, ఉపప్లీడర్ రాజేశ్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరిరావును సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, నిర్మల్, సారంగపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు భీమ్‌రెడ్డి, అబ్దుల్ హదీ, లింగాగౌడ్, శైలేందర్ తదితరులు ఉన్నారు.

వుషూ పోటీల్లో ప్రతిభ

కుంటాల: జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో ఇటీవల నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి వుషూ పోటీల్లో కుంటాల విజయసాయి పాఠశాల విద్యార్థులు నిశాంత్ బంగారు, తులసి వెండి, చరణ్‌కుమార్ కాంస్య పతకాలు సాధించారు. వీరికి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పతకాలు బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ స్వప్న, పీఈటీ రాథోడ్ అరవింద్ సన్మానించారు.

నేడు ప్రతిష్ఠాపన

బాసర: మండలకేంద్రంలోని శ్రీ పాపహారేశ్వర ఆలయంలో శిఖర, ఉత్సవ విగ్రహ పునఃప్రతిష్ఠాపన శనివారం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. తెల్లవారుజామున వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శివుడికి రుద్రాభిషేకం, బిల్వార్చన, చండీ హోమం వంటి విశేష పూజలు నిర్వహించనున్నారు. ఉదయం ఏడు గంటలకు బస్టాండ్ నుంచి వీధుల గుండా ఉత్సవ విగ్రహాల ఊరేగింపునకు మహిళలు మంగళహారతులతో వచ్చి గ్రామ దేవతలకు స్వాగతం పలకాలని కోరారు.

దారులన్నీ ధర్మారం వైపే..

- కోతిదేవుని జాతరకు పోటెత్తిన భక్తులు



కోతిదేవుని సమాధి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



ఆలయం వద్ద భక్తుల కోలాహలం

లక్ష్మణచాంద: జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి లక్ష్మణచాంద మండలం ధర్మారంలో జరుగుతున్న కోతిదేవుని జాతరకు భక్తులు పోటెత్తారు. గురువారం రాత్రి 11 గంటలకు రథోత్సవంతో జాతర ప్రారంభం కాగా.. శుక్రవారం ఉదయం వరకు కోతిదేవుని ఆలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. కోనేరులో పుణ్యస్నానాల అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. మామడ, సోన్, నిర్మల్‌రూరల్, ఖానాపూర్ మండలాల నుంచి భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. పీచర నుంచి ధర్మారం గ్రామం వరకు భక్తులు బారులు తీరారు. సాయంత్రం వరకు మహాఅన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పకడ్బందీగా బందోబస్తు..

జాతర సందర్భంగా గురువారం సాయంత్రం నుంచే ఎస్సై సుమలత ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రత్యూష ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

26న సీపీఐ శతాబ్ది ఆవిర్భావ వేడుకలు



ముధోల్‌లో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్

ముధోల్: కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆవిర్భవించి ఈ నెల 26 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో శతాబ్ది ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విలాస్ అన్నారు. శుక్రవారం ముధోల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల కోసం భూస్వామ్య పెత్తందారులు, జమీందారులపై పోరాటం సాగించిన కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లా రూపాలి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొండిబా, సీపీఐ నాయకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం

భైంసాటౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన సీపీఐ పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విలాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద సీపీఐ శతాబ్ది ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 26న జిల్లాకేంద్రంలో శతాబ్ది ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ఆర్ ఉపాలి, ముత్యం, సోమేశ్, విఠల్, లతీఫ్, హాజీ, సట్వాజీ, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం.. కంటి ఆసుపత్రి



ముధోల్‌లో మాట్లాడుతున్న నారాయణ్‌రావు

ముధోల్: మండల కేంద్రంలోని భోస్లే గోపాల్‌రావు కంటి ఆసుపత్రి పేదలకు వరమని మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్ అన్నారు. శుక్రవారం ఆసుపత్రి 28వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఆసుపత్రి ఆధ్వర్యంలో శస్త్రచికిత్సలు చేసి 100 మందికి పైగా చూపు ప్రసాదించినట్లు పేర్కొన్నారు. 42,819 మంది పేదలకు వైద్యపరీక్షలు, శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. కంటి సమస్యలున్న వారు ఈ ఆసుపత్రికి రావాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్‌చార్జి రాజశేఖర్, డాక్టర్ వివేక్ ప్రవీస్ దావే, డాక్టర్ ధావే తరుజన్, వైద్యులు శ్రావ్యరెడ్డి, ప్రశాంతి, రోహన్, గౌరీ, కేసరి, పర్యవేక్షకులు సందీప్ రావు, శ్రీకాంత్, నరేశ్‌కుమార్, డాక్టర్ జకీన్, సాయన్న, నగేశ్, దత్తు, అక్షయ్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

భైంసాటౌన్: అన్నివర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.నారాయణ్ రావు పటేల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో పలువురికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన చెక్కులను తమ ప్రభుత్వం మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, భోజరాం పటేల్, మాజీ సర్పంచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

కుభీర్: మండలంలోని సేవాదాస్‌నగర్‌తండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలు మంజూరయ్యాయి. శుక్రవారం నిధుల మంజూరు పత్రాలను తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్.. గ్రామస్తులకు అందించారు. కాంగ్రెస్ నాయకులు జె.దత్తురాం, గంగాధర్ తదితరులు ఉన్నారు.

వరికొయ్యలకు నిప్పు పెట్టొద్దు

- జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్



సోన్ : రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్

సోన్: పొలాల్లోని వరికొయ్యలకు నిప్పు పెట్టకుండా.. భూమిలోనే కలియదున్నాలని జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని కూచన్‌పల్లి గ్రామంలో వరికొయ్యలను కాలిస్తే వచ్చే నష్టాల గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ వరికొయ్యలను కాల్చడం ద్వారా నేల సారం దెబ్బతిని మిత్రపురుగులు నశించిపోతాయన్నారు. యూరియాకు బదులు నానో యూరియా వినియోగిస్తే మంచి లాభాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): వరికొయ్యలకు నిప్పు పెడితే వచ్చే నష్టాల గురించి మండలంలోని గొల్లమాడ, రాంపూర్, చాక్‌పల్లి గ్రామాల్లో రైతులకు ఏఈఓలు గణేశ్, భాగ్యలక్ష్మి, రమ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

బాసర: వరికొయ్యలను భూమిలోనే కలియదున్నితే భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి శ్రీకర్ అన్నారు. మండలంలోని రేణుకాపూర్ శివారులో రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవో అజయ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఉత్సవం

లోకేశ్వరం: మండలంలోని ధర్మోరలో శుక్రవారం హనుమాన్ ఉత్పటన ఉత్సవం వేదపండితులు ఆనంద్ రావు కులకర్ణి (హైదరాబాద్) ఆధ్వర్యంలో నిర్వహించారు. హనుమాన్ పారాయణం, గణపతి పూజ, హోమం, అఖండ దీపారాధన, పుణ్యహావచనం, అభిషేకం చేశారు. అంతకుముందు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ పండితులు సురేశ్‌శర్మ , గ్రామస్తులు ఉన్నారు.

ట్రాక్టర్‌కు మరమ్మతు చేయించాలి

లక్ష్మణచాంద: పంచాయతీ ట్రాక్టర్‌కు వెంటనే మరమ్మతులు చేసి ఇంటింటి నుంచి చెత్తను సేకరించాలని ఎంపీడీవో రాధ సిబ్బందికి సూచించారు. మండలంలోని న్యూకంజర్‌లో పంచాయతీ ట్రాక్టర్ నడువకపోవడంతో చెత్త సేకరణ నిలిచిపోయింది. శుక్రవారం గ్రామం వెళ్లిన ఎంపీడీవో ట్రాక్టర్ పరిశీలించి పంచాయతీ కార్యదర్శితో మాట్లాడారు.

ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం



భైంసాలో ప్రయాణికులకు గులాబీ పువ్వులు అందిస్తున్న డీఎం హరిప్రసాద్

నిర్మల్‌టౌన్: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదం అని నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ బస్టాండ్‌లో ప్రయాణికుల మర్యాద దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా బస్సులోని ప్రయాణికులకు పువ్వులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ.. ప్రతి నెల మూడో శుక్రవారం మర్యాద దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివాహాలు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇస్తామని.. పుణ్యక్షేత్రాలకు నడుపుతున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఏఆర్ రెడ్డి, కంట్రోలర్లు దేగం భాస్కర్, జీఆర్ రెడ్డి, భోజాగౌడ్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసాటౌన్: ప్రయాణికులు ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాల బారిన పడవద్దని ఆర్టీసీ డిపో మేనేజర్ హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మర్యాద దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు గులాబీ పువ్వులు అందించారు. అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, స్టేషన్ మేనేజర్ శేఖర్, కంట్రోలర్ వీరయ్య, సిబ్బంది ఉన్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి చేద్దాం'



నియామక పత్రం అందిస్తున్న రాజు

సోన్: బీజేపీ బలోపేతానికి కృషి చేద్దామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని జాఫ్రపూర్ గ్రామంలో బూత్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. 142వ పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా బర్ల శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వేముల ప్రకాశ్, 143వ బూత్ అధ్యక్షుడిగా పూండ్రు మోహనరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నిమ్మల వంశీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వీరికి నియామక పత్రం అందజేశారు. బూత్ కమిటీ ఎన్నికలకు మండల ప్రధాన కార్యదర్శిగా మేకల అశోక్, పరిశీలకుడిగా ముత్కపల్లి నరేశ్ వ్యవహరించారు. హరీశ్‌రెడ్డి, మార గంగారెడ్డి, బర్ల రాజారెడ్డి, జంగిలి రాకేశ్, వన్నెల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

తానూరు: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్ లింగంమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని నెలలుగా సకాలంలో బిల్లులు అందకపోవడంతో అప్పులు చేసి విద్యార్థులకు వండి పెడుతున్నామని వాపోయారు. కోడిగుడ్డు ధర రూ.7 ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం తమకు రూ.5 మాత్రమే చెల్లిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గౌరవ వేతనం అందరికీ రావడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.500కే సిలిండర్ అందించి గౌరవ వేతనం నెలకు రూ.10వేలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు భారత్‌బాయి, సవిత్రబాయి, గంగాధర్, ఆయా గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

సమ్మెలో కార్మికులు.. వంటలో ఉపాధ్యాయులు



తానూరులో వండుతున్న పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు

తానూరు: తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తున్నారు. విద్యార్థులు ఉపవాసం ఉండకుండా శుక్రవారం తానూరు జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బంది, ఉపాధ్యాయులే వంట చేసి విద్యార్థులకు భోజనం వడ్డించారు.

ఇళ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



బోరిగాంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాధ



కుంటాలలో పరిశీలిస్తున్న ఎంపీడీవో లింబాద్రి



లోకేశ్వరంలో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి మార్కింగ్ ఇస్తున్న అధికారులు

లక్ష్మణచాంద: లబ్ధిదారుల గుర్తింపునకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో రాధ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని న్యూకంజర్, బోరిగాం గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. అర్హుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని సూచించారు.

కుంటాల: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీవో లింబాద్రి పరిశీలించారు. ఎంపీవో ఎంఏ రహీంఖాన్, ఏపీవో గట్టుపల్లి నవీన్, ఏపీఎం అశోక్, సిబ్బంది ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని కిష్టాపూర్, లోకేశ్వరం, ధర్మోర, వట్టోలి గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శుక్రవారం ఎంపీడీవో వెంకటరమేశ్ పరిశీలించారు. యాప్‌లో దరఖాస్తుదారుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

లోకేశ్వరం: నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఏఈ సైవరాం మార్కింగ్ చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్ఐ బాలకిషన్, సర్వేయర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసనలు



నిర్మల్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు



బాసరలో దహనం చేస్తున్న అంబేడ్కర్ సంఘం నాయకులు

నిర్మల్‌టౌన్: పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద గాల చౌరస్తాలో శుక్రవారం సీపీఎం నాయకులు నిరసన చేపట్టారు. ఈసందర్భంగా దిష్టిబొమ్మను దహనం చేశారు. అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి.. పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రత్నం, శంభు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: కేంద్ర మంత్రి అమిత్‌షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని అంబేడ్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి జగన్నాథ్‌రావు చౌరస్తాలో రాస్తారోకో చేశారు. మేష సతీశ్, ద్యావతి రాజేశ్వర్, కావలి సంతోశ్, జన్నారపు శంకర్, నేత శ్యామ్, మ్యాదరి రాజేశ్వర్, రాజ్‌కుమార్, ప్రవీణ్, తదితరులున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. మోర్తాటి వంశీ, రాయల్, మెస్రం హరి, మైస శ్రీనివాస్, అమీర్, జుబేర్, ఉమర్, ఆదిల్, కల్యాణ్ తదితరులున్నారు.

బాసర: మండలకేంద్రంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. జై భీమ్ యువజన సంఘం అధ్యక్షుడు కొఠారి భూమన్న, గౌరవ ప్రధాన కార్యదర్శి పద్మారావు, ఉపాధ్యక్షుడు అల్లం సతీశ్, కోశాధికారి మాడోళ్ల గంగన్న, కార్యదర్శి పల్లె దేవారావు, సంజీవ్, నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

కడెం: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై వాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఇందులో నాయకులు భూషణ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రేంకల శ్రీనివాస్, టి.రమేశ్, యాదగిరి, బబ్లూ, సత్యం, ధర్మయ్య, కె.రమేశ్, తదితరులున్నారు.

నిర్మల్‌టౌన్: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షాను వెంటనే కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు భూమేశ్, శ్రీనివాస్, నయీమ్, కత్తి శేఖర్, బొడ్డు ముత్యం తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై కేసు'

ఖానాపూర్: రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్షతోనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఈకార్ రేసింగ్ వ్యవహారంలో కేసు నమోదు చేసిందని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు నిలదీస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నందనే కేటీఆర్‌పై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని పేర్కొన్నారు. అక్రమ కేసుపై అసెంబ్లీలో చర్చకు ఎందుకు వెనుకడుగు వేస్తుందో ప్రజలకు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాలువల నిర్మాణానికి సర్వే



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

కుంటాల: మండలంలోని ఓలా, కుంటాల, సూర్యాపూర్, విఠాపూర్, లింబా(కె) గ్రామాల మీదుగా 27వ ప్యాకేజీలో భాగంగా ప్రాణహిత –చేవెళ్ల కెనాల్ నిర్మించారు. శుక్రవారం వెంకూర్– కుంటాల శివారులో నీటిపారుదల, రెవెన్యూ అధికారులు ఉపకాల్వల నిర్మాణానికి సర్వే నిర్వహించారు. ఆర్ఐ అడెల్లు, నీటిపారుదలశాఖ ఏఈ గంగాధర్, సర్వేయర్ సాయిలు, సిబ్బంది విఠల్, రైతులు ఉన్నారు.